తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
07 మే 2024
పేజీలు : 08
Follow :



## కాంగ్రెస్‌ది

# రివర్స్ గేర్ పాలన

### పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రానికి చేసిందేమీ లేదు
### మేము మండుటెండుల్లో నీళ్లిస్తే..కాంగ్రెస్ కన్నీళ్లు ఇస్తుంది

- మహిళలను ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదు
- కెసిఆర్‌ను తిట్టుడు.. దేవుడిపై ఓట్టు పెట్టుడు సీఎం పని
- కొండపాక,కుకునూరు పల్లి రోడ్ షోలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు 8లో..

కొండపాక, కుకునూరుపల్లి మే 6(జనం సాక్షి): ఐదు నెలల కాంగ్రెస్ పాలన రివర్స్ గేర్‌ల ఉందని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సోమవారం కొండపాక, కుకునూరు పల్లి మండలలో నిర్వహించిన రోడ్ షోలో మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డితో కలిసి హాజరయ్యారు.



## వెంకటరామిరెడ్డికి ఓటేయాలని

# ఇంటింటి ప్రచారం

### మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

**చిన్న శంకరంపేట మార్చ్ 6 (జనం సాక్షి)**

చిన్న శంకరంపేట మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి వెంకట్రాం రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించలన్నారు. కొండాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లూరి రాజు, మాజీ సర్పంచ్ సత్య గౌడ్, కుంట సిద్ధిరాములు, మాజీ ఎంపిటిసి భూమయ్య, చాకలి శేఖర్, కుంట శేఖర్, అరవింద్, రాజు, నాగరాజు, శంకర్ గౌడ్, గొల్ల కుమార్, సంతోష్, సిద్ధ రాములు, నారాయణ, యాదగిరి, లింగం, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉజ్వల స్టేట్ ర్యాంకర్లను సన్మానించిన ఎమ్మెల్యే చింత

**సదాశివపేట మే 6 (జనం సాక్షి)**

సదాశివపేట పట్టణ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సదాశివపేట పట్టణంలోని ఉజ్వల జూనియర్ కళాశాల స్టేట్ మరియు పట్టణ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ శాలువాలతో సన్మానించారు. బిపిసి ఫస్ట్‌లో స్టేట్ నాలుగవ ర్యాంకు సాధించిన విద్యార్థిని నేహా ఫిర్దోస్ 435 మార్కులు వచ్చిన విద్యార్థిని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందిస్తూ మీగతా 8లో..

## మీకన్నా గొప్ప సేవ పరులు

# ఎవరు లేరు..!

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



మీ కన్నా గొప్ప సేవ పరులు, ఆధ్యాత్మిక వేత్తలు, దేవాలయ ధర్మ కర్తలు ఎవరూ లేరని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్ హాల్‌లో ఆర్య వైశ్య కార్పోరేషన్ తొలి చైర్మన్ కల్వ సుజాత కు జరిగిన సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డితో కలిసి ఆయన హాజరై ప్రసంగించారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన ఆర్య వైశ్య కార్పోరేషన్ ను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల లోపే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసి, ఆర్యవైశ్యుల ఆత్మ గౌరవాన్ని పెంచారని ప్రస్తుతం మన మహబూబ్ నగర్ బిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హెూదాలో ఉన్నారని, అలాంటి మంచి వ్యక్తికి మద్దతు ఇచ్చి అండగా నిలవాలని, అందుకే మన మందరం చేతి గుర్తుకు ఓటేసి మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచందర్ రెడ్డి గెలిపించాలని ఆయన కోరారు. ఆర్య వైశ్య కార్పోరేషన్ తొలి చైర్మన్‌గా కల్వ సుజాతను ఎంపిక చేయడం 8లో..



## బూత్ కమిటీ నాయకులతో కొమ్మూరి సమీక్ష సమావేశం

**చేర్యాల మే 06 (జనం సాక్షి) :**
చేర్యాల మండలంలోని అన్ని గ్రామాల బూత్ కమిటీ సభ్యుల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు అందరూ కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్న విషయం ప్రతీ ఓటర్ కు చేరాలని, 13వ తేదీన బూత్ కమిటీ సభ్యులు వారి బూత్‌లో ప్రతి ఓటర్‌తో ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని దిశా నిర్దేశం చేశారు.



## నీలం మదును గెలిపించండి

**తూప్రాన్ మే 6(జనం సాక్షి):**
చెయ్యి గుర్తుకు ఓటేసి బడుగు బలహీన వర్గాల బిడ్డ నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని మనోహరాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగరావు గౌడ్ మాజీ ఎంపిటిసి కృష్ణ గౌడ్ మండల కేంద్రమైన మనోహరాబాద్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించారని ప్రకటించిన పథకాలు అమలు కావాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని తప్పనిసరిగా గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునే వారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తారని 200 యూనిట్లు కరెంటు బిల్లు మాఫీ చేశారని ప్రకటించిన కాంగ్రెస్ గుర్తుకు గెలిపించాలని కోరారు. ప్రచారంలో బుర్ర దుర్గ స్వామి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికి కాంగ్రెస్ అమలు చేయనున్న ప్రమాణ పత్రం కార్డు కరపత్రం ఓటర్లకు అందజేశారు.

## మనోహరాబాద్‌లో నేడు నీలం మధు రోడ్ షో

**తూప్రాన్ మే 6(జనం సాక్షి):**
మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నీలం మధు మంగళవారం రోజు రోడ్ షో నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



మల్లారెడ్డి మాజీ సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింగరావు గౌడ్ మాజీ ఎంపీటీసీ రేఖల కృష్ణ గౌడ్ తెలిపారు. వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మనోహరాబాద్ మల్లన్న గుడి వద్ద నుండి ర్యాలీ ప్రారంభించి దండుపల్లి రంగయ్యపల్లి వరకు కొనసాగుతుందని రంగాయపల్లి వద్ద అభ్యర్థి నీలం మధు ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హాజరవుతారని తూప్రాన్ మనోహరాబాద్ మండలాల నుంచి భారీ సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు. విలేకరుల సమావేశంలో జావేద్ దశరథ రమేష్ గౌడ్, నాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల గెలుపుకై సీపీఐ, కాంగ్రెస్ ప్రచారం



**చేర్యాల మే 06 (జనం సాక్షి):**
ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎండి. హైమద్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్‌ల ఆధ్వర్యంలో సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిజెపి 10 సంవత్సరాల పాలనలో ఈ దేశానికి చేసింది శూన్యమని, రాష్ట్రాలకు ఇచ్చిన విభజన హామీలు కలగానే మిగిలాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి బడా పెట్టుబడిదారులకు అప్పనంగా అమ్మేస్తూ భద్రత లేకుండా చేస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని రైతాంగాన్ని తీవ్రంగా సంక్షోభంలోకి నెట్టివేసిందని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు అడ్డగోలుగా పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని, దేవుళ్ళ పేరుతో మత రాజకీయాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్య రాజకీయ విలువలను నాశనం చేస్తూ మత కల్లోలాలు సృష్టిస్తున్న బిజెపిని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కెసిఆర్ దొర అహంకారంతో ఒంటెద్దు పోకడతో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టివేసి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నియంతలా వ్యవహరించిన బీఆర్ఎస్ బిజెపిలను చిత్తుగా ఓడించి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేసే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎర్రోళ్ల మల్లయ్య, తోళ్ల వేణు, అమరగొండ మల్లేష్, తాటికొండ సుభాష్, డప్పు రాజేందర్, పొడాల శివ, పెద్దముత్తని పోషయ్య, పెద్దముత్తని చందు, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి గల్లీలలో హోరెత్తుతున్న మేఘన్న ఇంటింటి ప్రచారం



### మార్నింగ్ వాక్‌లో ఎంపి ఎన్నికల ప్రచారానికి అనూహ్య స్పందన

**వనపర్తి బ్యూరో మే 06 (జనం సాక్షి)**
నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని కోరుతూ గత 11 రోజులుగా వనపర్తి పట్టణంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేపట్టిన మార్నింగ్ వాక్ ఇంటింటి ప్రచారానికి అనూహ్యస్పందన లభిస్తుంది. సోమవారం పట్టణంలోని 1, 2.వార్డు నడింగేరిలో, కమాన్ చౌరస్తాలో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం చేపట్టి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎంపీ అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రముఖ వైద్యుడు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వార్డు కౌన్సిలర్లు చుక్కరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన కంచిరావుపల్లి సర్పంచ్, ఉపసర్పంచ్

### సర్పంచ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న జనంపల్లి ఎంపీటీసీ రాధాకృష్ణ



**వనపర్తి బ్యూరో మే 06 (జనం సాక్షి)**
పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామ సర్పంచ్ సుజాత తేజ వర్ధన్, ఉపసర్పంచ్ భాస్కర్, లతోపాటు జనంపల్లి ఎంపీటీసీ రాధాకృష్ణ సింగిల్ విండో డైరెక్టర్ బాలరాజు వార్డ్ మెంబర్ సీ రాములతో పాటు రెండు గ్రామాలకు చెందిన 150 మంది బిఆరెస్ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో వీరికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఅరెస్ పార్టీలో ప్రజాప్రతినిధులుగా కొనసాగేమే తప్ప అడుగడుగున ఆత్మా గౌరవాన్ని చంపుకుని బతకాల్సి వచ్చిందని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ రంజిత్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాగర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



**కొండపాక,కుకునూరుపల్లి,మే 6(జనం సాక్షి):**
మండలంలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మిట్టపల్లి ఋషి ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నర్సారెడ్డి పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల అమలు పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని వారు అన్నారు. పార్టీలో చేరిన వారిలో తిరుపతి రెడ్డి, ఉపేందర్ గౌడ్, సాయి రెడ్డి, అంజి గౌడ్, నరేష్ యాదవ్, దేవానందం, రమేష్ యాదవ్, రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## బిజెపితోనే దేశ ప్రగతి

### ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోల రవికుమార్

**మాగనూరు మే 06 (జనం సాక్షి):**
కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ద్వారానే ప్రగతి సాధ్యమని అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం దొరుకుతుందని బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి శంకరోళ్ళ రవికుమార్ అన్నారు. సోమవారం మాగనూరు మండలం నెరడుగాం గ్రామంలో బిజెపి రవి కుమార్ ఆధ్వర్యంలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ 58 బూత్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశాన్ని దశాబ్దాల పాటు ఏలిన కాంగ్రెస్ అదోగతి పాలు చేసిందని అన్నారు. కానీ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్ది ప్రపంచ అగ్రదేశాల సరసన నిలబెట్టారని అన్నారు. కానీ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జొడో యాత్ర పేరుతో తొడో కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ కపట నితిని గుర్తించి అప్రమత్తంగా ఉండాలని దేశం కోసం ధర్మం కోసం బిజెపికి ఓటు వేసి నరేంద్ర మోడీ నీ మూడోసారి ప్రధానిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు విద్యాసాగర్ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్, విండో డైరెక్టర్ భిమేశ్, నాయకులు ఆనంద్, వినోద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి, మంత్రి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న గాజుల రమేష్

**కోహెడ మే 06 (జనం సాక్షి)**
మండలంలోని కూరెల్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్ గాజుల రమేష్, హుస్నాబాద్ బీజేపీ నియోజకవర్గ, కూరెళ్ల నాయకులతో కలిసి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ల సమక్షంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న వారిలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కూరెళ్ళ బీజేపీ సీనియర్ నాయకులు, కోహెడ మండల కార్యదర్శి గాజుల వెంకటేశ్వర్లు, అలాగే బీఆర్ఎస్ నాయకులు కోనవేని రాజు తదితరులు ఉన్నారు.

# బీసీ బిడ్డను ఆశీర్వదించండి

## నీలం మరుగు సేవ చేసే భాగ్యాన్ని కల్పించండి

## వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి

**వెల్దుర్తి మే 6 (జనం సాక్షి)**



మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముదిరాజుల ముద్దుబిడ్డ నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని కులాల అన్ని వర్గాల వారికి పార్టీలో సమన్యాయం కల్పిస్తుందని దానికి నిదర్శనమే నీలం మధు అని నీలం మధు గొప్ప ప్రజా సేవకుడు అని పటాన్చెరు నియోజకవర్గంలో స్వచ్ఛంద సంస్థల ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి పేదమనుసుల మనసులను దోచుకున్న వ్యక్తి అని ఇప్పుడు టిఆర్ఎస్ ధన బలం కాంగ్రెస్ జనబలం మధ్య యుద్ధంలా ఎన్నికలు ఉన్నాయని జనబలం ముందు ధన బలం ఓటమి ఖాయమని ఆయన అన్నారు. బిజెపి పార్టీ వాళ్లు రాముని పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతున్నారని దేవుని పేరు చెప్పుకోవడం చాలా బాధాకరమని దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలి అని ఆయన అన్నారు. ఏది ఏమైనప్పటికీ నీలం మధు భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అని ఆయన అన్నారు.




# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ సంజీవరావు

**పుల్కల్ మే 06 (జనం సాక్షి)**

ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల దృశ్య సోమవారం నాడు చౌటకూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు శివంపేట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుల్కల్ ఉమ్మడి మండలంలో ఉన్న ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు ఎక్కడ కూడా ఓటు వేయడానికి వచ్చిన ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని వారు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. వీరి వెంట జోగిపేట సిఐ అనిల్ కుమార్, పుల్కల్ ఎస్సై శ్రీకాంత్, చౌటకూర్ మండల తాసిల్దార్ ఈశ్వరి రాణి ఉన్నారు.




## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

మాజీ ఎమ్మెల్యే,నారాయణ పేట జిల్లా బి.ఆర్.ఎస్.అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి 60వ. జన్మదిన వేడుకలు పేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం గొడుగు గెరి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్థానిక చిన్నపిల్లల ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్‌లు పంపిణీ చేశారు. జిల్లా బి.ఆర్.ఎస్.పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ మిఠాయిలు పంచారు. ఈకార్యక్రమంలో స్థానిక పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు విజయ్ సాగర్, ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి చెన్నారెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్ కే.సుదర్శన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కన్నా జగదీష్, బుల్లెట్ రాజు, సురేందర్ రెడ్డి, బోయ లక్మన్, మైనార్టీ అధ్యక్షుడు మహిముద్ అన్సారీ, ఫిరోజ్, జాకీర్ హజారే, తాజోద్దీన్, ఆన్ పూర్ మైనను, తాకి మొజాన్, వహిద్, కడెంపల్లి రఘు, లక్మన్ సిద్ధన్, రఘు, పోషల్ సంతోష్, చెన్నారెడ్డి, కడమంచి నారాయణ, బట్టి రవి, వీరేష్ (అప్పి) తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను ఢిల్లీలో వినిపించే దమ్మున్న వ్యక్తి వెంకటరామిరెడ్డిని గెలిపించండి

**తూప్రాన్ మే 6( జనం సాక్షి):**

మన సమస్యల గురించి ఢిల్లీలో మాట్లాడే సత్తా ఉన్న వ్యక్తి కలెక్టర్గా పనిచేసి పేద ప్రజలకు సేవ చేయడానికి రాజీనామా చేసి ముందుకు వచ్చిన మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి తెలిపారు. తూప్రాన్ మండలంలోని కిష్టాపూర్ ఇమాంపూర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని ఆయన మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు కేసీఆర్ చేసిన సేవలను గుర్తించుకొని ఆయనను మరవకుండా మూడోసారి గెలిపించా రని ఇతర ప్రాంతాల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాయమాటలకు నమ్మి ఓట్లేసిన పాపానికి అనుభవిస్తున్నారని పశ్చాత్తాప పడుతున్నారని



అన్నారు. రైతన్నల అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులు అప్పులు చేయకుండా ఉండడానికి ఎకరానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారని కరెంటు వల్ల గాని పాముకాటుకు వల్ల గాని రైతులు చనిపోతే 5 లక్షల రూపాయల బీమా ఇచ్చారని మహిళలు తాగునీటికి బావుల వద్దకు వెళ్లి తీసుకురావద్దన్న ఉద్దేశంతో 300 కిలోమీటర్ల దూరంలో గల గోదావరి నీటిని తీసుకొచ్చి ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ ఇచ్చిన మహనీయుడు అని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు గతంలో ఏ విధంగా ఉండే ఇప్పుడు ఏ విధంగా ఉందని మీరే గమనించాలని కోరారు. మెదక్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకట్రామిరెడ్డి జిల్లా కలెక్టర్గా 11 సంవత్సరాలు పనిచేశారని ప్రజల సమస్యలు తెలుసుకునే వ్యక్తిగా ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో యువతకు ఉపాధి ఉద్యోగం కల్పించాలని ఉద్దేశంతో తన కుటుంబ సొంత నిధుల నుండి 100 కోట్లుతో యువతకు శిక్షణతో పాటు ఉద్యోగ ఉపాధి కల్పించడానికి కేటాయించారని తెలిపారు తెలంగాణ తెలంగాణ సమస్యలను ఢిల్లీలో వినిపించడానికి దమ్మున్న వ్యక్తి వెంకటరామ్ రెడ్డి అని అలాంటి వ్యక్తిని మనము భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాణి సత్యనారాయణ గౌడ్, మండల బీహార్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్ కృష్ణారెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశం అభివృద్ధి చెందాలంటే బిజెపి రావాలి

## కేంద్రమంత్రి మురుగన్

**బిజినాపల్లి మే 6 (జనం సాక్షి)**

దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కావాలని కేంద్రమంత్రి మురుగన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపుకై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అయితే రాజ్యాంగం రద్దు పరుస్తామని అసత్యపు ఆరోపణలు చేసుకుంటూ పోవడం సరికాదన్నారు. శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల ముందుకు ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు. గత పది సంవత్సరాల లో మోడీ ప్రభుత్వం బలహీన వర్గాలకు అన్ని రకాలుగా అభివృద్ధి పరిచిందని ఆయన గుర్తు చేశారు. రాహుల్ గాంధీ లక్ష రూపాయలు మహిళలకు ఇస్తామని హామీలు ఇస్తున్నారు కానీ మోడీ రెండు కోట్ల మహిళలను లక్షధికారులుగా చేయడానికి డ్రోన్స్ ఇస్తున్నామని హామీ ఇచ్చారు. దేశంలోని బీసీ ప్రజలకు చేపలు తినడం కాదు కానీ చేపలు పట్టే వారిగా మోడీ తయారు చేశారన్నారు. ముచ్చటగా మూడవసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమని బరాబర్ 400 సీట్లు గెలవడం సత్యమని ఆయన అన్నారు. బిజెపి పార్టీ అభ్యర్థిని అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నాగర్ కర్నూల్ సెగ్మెంటును అన్ని రకాలుగా అభివృద్ధి



చేసుకుందామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దిలీప్ ఆచారి జక్కా రఘునందన్ రెడ్డి, నాగేంద్ర గౌడ్, అశోక్ రెడ, భూషయ్య నారాయణ చారి, మహేష్ వెంకటేష్ జయజి, వివిధ గ్రామాల బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల ఇంటింటి ప్రచార కార్యక్రమం

**సదాశివపేట మే 6 (జనం సాక్షి)**



సదాశివపేట పట్టణంలోని 14వ వార్డులో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిపాడ్ రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంనిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా చేతి గుర్తుకే ఓటేయాలని 14 వ వార్డు ప్రజలకు ఇంటింటికి తిరుగుతూ రమేష్ అభ్యర్థించారు. నీలం మధు నిరుపేద కుటుంబంలో పుట్టి వార్డు మెంబెర్, గ్రామ సర్పంచ్, ఎమ్మెల్యే అభ్యర్థిగా అంచాలంచాలుగా ఎదుగుతూ ఇప్పుడు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా మనముందుకు వచ్చాడు. సహాయం కోరి వచ్చే ప్రజలకు కార్యకర్తలలకు మీకు నేనున్నాను అనే భరోసా ఇచ్చే వ్యక్తి మన నీలం మధు అని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడీల నరేందర్ గౌడ్, సంగమేశ్వర్ రెడ్డి, దర్జీ రవీందర్, అంకెనపల్లి శివ, గడీల యాదగిరి గౌడ్, ముజీబ్, సురేష్, సంగప్ప, మిరియాల వీరేశం గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్‌లో ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

**మానవపాడు, మే 6 (జనం సాక్షి)**



జోగులాంబ గద్వాల్ జిల్లా,అలంపూర్ నియోజకవర్గం..మానవపాడు మండల కేంద్రంలోని, మండల పరిషత్ కార్యాలయంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆధార్ నమోదు సూపర్వైజర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ.. ఆధార్ కార్డు ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఆధార్ నమోదు కేంద్రంలో కొత్త ఆధార్ కార్డులు, ఆధార్ కార్డులో ఫోన్ నెంబర్లు అప్డేట్, బయోమెట్రిక్, ఆధార్ కార్డులో పుట్టిన తేదీ మార్పులు, పేరు మార్పు, చిరునామా మార్పు, ఆధార్ లో తప్పులు సవరణ, మొదలుగు సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయా సవరణలకు సంబంధించిన ధ్రువపత్రాలు తీసుకొని రాగలరని వారు ప్రజలకు, వినియోగదారులకు తెలిపారు.




# గ్రామీణ క్రీడాకారులకు చేయూత అందిస్తా

## ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి మే 6 (జనం సాక్షి)**

గ్రామీణ క్రీడాకారులకు చేయూత అంది స్తానని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఆర్‌పిఎల్ 4 క్రికెట్ టోర్నమెంట్ ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకుం టానని అన్నారు. పేద క్రీడాకారులకు అండగా ఉంటానని పేర్కొన్నారు. క్రీడాకారులు శాలువాతో గోలి శ్రీనివాస్ రెడ్డినీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పుట్ట రామ్ రెడ్డి ,మాజీ వైస్ ఎంపిపి అనిల్ కుమార్, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, నాయకులు ఈశ్వరయ్య, శేఖర్ రాఘవేందర్ రెడ్డి, రాధా కిషన్, తాసిద్దిన్, జంగయ్య రమేష్, సుధీర్, బాలకృష్ణ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి

## జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు

**మానవపాడు, మే 6 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల్ జిల్లా
మానవపాడు మండల కేంద్రంలోని, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకెపోగు రాంబాబు సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలకు చేతనైతే మండల్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. ఆ పార్టీలు 60 శాతానికి పైగా ఉన్న దేశంలోని బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే పరిగణిస్తున్నాయని అన్నారు. సోమవారం ఆయన మానవపాడు మండల కేంద్రంలో, లోక్ సభ



ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీల రిజర్వేషన్లను కాంగ్రెస్,బిజెపిలు ఎప్పుడు అడ్డుకుంటునే ఉంటాయని అన్నారు. బీసీల రిజర్వేషన్ల ఉద్యమమును అణచివేసిన చరిత్ర కాంగ్రెస్, బిజెపిలదని అన్నారు. మండల్ సిఫారసులను అమలు చేయాలని బీసీలు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తే.. భారతీయ జనతా పార్టీ కమండల్ యాత్ర చేసీ ఉద్యమాన్ని అడ్డుకుందని పేర్కొన్నారు. బీసీల ఉద్యమంను అణచి వేయడానికి నాడు ఇంద్ర గాంధీ ఆర్ఎస్ఎస్ సహకారం తీసుకుందని విమర్శించారు.కాంగ్రెస్–బిజెపిలు వేరువేరు పార్టీలైన.. వాటి పని విధానం ఒకటేనని అన్నారు. కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తే మండల కమిషన్ సిఫారసులను అమలు చేసి చట్ట సభల్లో రిజర్వేషన్‌లను అమలు చేస్తుందన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలోని గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మత మైనార్టీలు బీఎస్పీకి మద్దతు ఇచ్చి పార్టీ అభ్యర్థి బీసమొల్లా యేసేపును అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవర మల్లప్ప

**మక్తల్, మే 06 (జనంసాక్షి)**
తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవర మల్లప్ప సోమవారం బీఆర్ఎస్



పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్లప్పకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి, మాదిరెడ్డి జలంధర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు గట్టు తిమ్మప్ప, బీ.శివకుమార్, నాయకులు జి.గోపాల్ రెడ్డి, జి.లక్ష్మారెడ్డి, గడ్డంపల్లి హన్మంతు, బోయ రవికుమార్, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సత్యసాయి చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మాతృశ్రీ ఈశ్వరాంబ డే సందర్భంగా సోమవారం నారాయణపేట సత్యసాయి బాబా మందిరంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నగర సంకీర్తన, మాతృశ్రీ ఈశ్వరాంబ అమ్మవారి, సత్యసాయి బాబా చిత్ర పటాలకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో భక్తి కీర్తనలు పాడుతూ మహామంగళహారతి చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదలు పంచి పెట్టారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సత్యసాయి చలివేంద్రంలో ఉచితంగా మజ్జిగ వితరణ చేశారు. మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం ఆనందంగా ఉందని, మాతృశ్రీ ఈశ్వరాంబ దినోత్సవం సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశామని సత్యసాయి సేవా సమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణమాచారి, సాయిరామ్, మల్లికార్జున్, గోపీనాథ్ రావు, అనంద్ చారి, బివిఎన్ రెడ్డి, సేవా సమితి సభ్యులు, విరుజా, సుగమ్మ, లలిత చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీనవర్గాల అభివృద్దే అర్ఎస్ ప్రవీణ్ కుమార్ లక్ష్యం

### ప్రచారంలో దూసుకెళుతున్న బిఆర్ఎస్ శ్రేణులు

**వనపర్తి బ్యూరో మే 06 (జనం సాక్షి)**
బిఅర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి అర్.యస్ ప్రవీణ్ కుమార్‌కి మద్దతుగా 19వ వార్డు లో బిఅరెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా బిఅరెస్ నాయకులు ప్యాట తిరుపతయ్య యాదవ్, సదుర్ల రమేష్‌లు మాట్లాడుతూ..గిరిజన బడుగు బలహీనవర్గాల అభివృద్దే అర్యస్ ప్రవీణ్ కుమార్ లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి హామీలు అమలు చేయాలంటే కెసిఆర్ ఆశీర్వదించి పంపిన ప్రవీణ్ కుమార్‌నీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మల్లు రవి రెండు సార్లు ఎంపిగా పనిచేసి అభివృద్ధి మరచి పైరవీలకు పరిమితం అయ్యారు అని అన్నారు. పోతిగంటి రాములు కన్నతల్లి లాంటి పార్టీని మోసం చేసి బిజెపి పార్టీలోకి వెళ్లారని ప్రజల సంక్షేమం విస్మరించి తన కొడుకు భరత్ ప్రసాద్ సంక్షేమం కోసం మాత్రమే పార్టీ మారారని 5ఏండ్లు ఎం.పీగా పనిచేసి పార్లమెంట్లో ఆరు ప్రశ్నలు అడిగి ప్రజలకు ద్రోహం చేశారు అని అన్నారు. అందుకే విద్యావంతుడు, మేధావి అయిన అర్.యస్.ప్రవీణ్ కుమార్‌కి మద్దతుగా నిలిచి మన ప్రాంత అభివృద్ధికి తొడుపడదామని అన్నారు. ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని వారు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు నాయకులు సుగూర్ మౌలాలీ యాదవ్, లక్మం, పోతులపల్లి రాజు సాగర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయం

**మఖ్తల్ మే 06 (జనం సాక్షి)**
ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయం అని బిజెపి ఏకంగా 400 పైగా ఎంపీ స్థానాలను గెలుచుకుంటుందని ఊట్కూరు మండల బిజెపి సీనియర్ నాయకులు బిజ్వార్ మహేష్ గౌడ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానంలో బిజెపి అభ్యర్థి డీకే అరుణ భారీ మెజారిటీతో విజయం సాధించడం తథ్యం అన్నారు. తెలంగాణలోని 17 స్థానాలకు పది స్థానాల్లో బిజెపి విజయ దుందుబి



మోగిస్తుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో కేవలం ఒక గ్యారెంటీ అమలు చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం ఖాయమని అన్నారు. దేశం కోసం ధర్మం కోసం మోడీ గెలవాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణలో మరోసారి బిజెపి సత్తా ఈ పార్లమెంటు ఎన్నికల్లో రుజువు కానున్నదని పేర్కొన్నారు. గ్రామ పర్యటన ద్వారా బిజెపి కమలం పువ్వు గుర్తును పేద ప్రజల దరి చేర్చినట్లు తెలిపారు. సామాన్య ప్రజలు సైతం ఈ దఫా కేంద్రంలో మోడీ రావాలని కోరుకుంటున్నారు. ప్రతిపక్షాలలో మోడీకి ధీటైన నాయకుడు కూడా లేరని అన్నారు. గతంలో కాంగ్రెస్ ను గుడ్డిగా నమ్మి ఓట్లు వేసిన ప్రజలు ఈ దఫా వాస్తవాన్ని గమనించి ఓటు వేస్తారని పేర్కొన్నారు. పాలమూరులో డీకే అరుణ విజయాన్ని ఎవరు ఆపజాలరని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భాజపా సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, ఉప్పు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**మక్తల్ మే 06 (జనం సాక్షి)**
ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మక్తల్ మండలంలోని గుడిగండ్ల గ్రామంలో బీరప్ప బండారు ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కుర్వ కులస్తుల శరీరంపై బండారు చల్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మాదాసి కురువ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరప్ప బండారు ఉత్సవాలు ప్రతి ఐదేళ్లకోసారి సామూహికంగా జరుపుకోవడం భక్తికి నిదర్శనం అన్నారు. భక్తి భావంతోనే మానవునికి ముక్తి మార్గం లభిస్తుంది అన్నారు. బీరప్ప బండారు ఉత్సవాల సందర్భంగా మాదాసి కురువాలు వేలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ఇన్చార్జి సలీమ్, మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, నరసింహారెడ్డి, ఈశ్వర్ యాదవ్, అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# దౌల్తాబాద్‌లో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ




**ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు గంప రవి గుప్తా.**

**దౌల్తాబాద్ మే 6(జనం సాక్షి)**
మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని శ్రీ గణేష్ ఆగ్రో కెమికల్ ఫర్టిలైజర్ ఆధ్వర్యంలో వచ్చిపోయే ప్రయాణికులకు వేసవికాలం సందర్భంగా మజ్జిగను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ప్రయాణికులను ఉద్దేశించి ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు గంప రవి గుప్తా మాట్లాడుతూ భానుని ప్రతాపానికి ప్రజలు ఇబ్బందులు పడడం చూడలేక ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా క్రమం తప్పకుండా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. మే ఒకటో తేదీ నుంచి భానుని ప్రతాపం తీవ్రంగా చూపడం మూలంగా కొంతమంది మహిళలు చిన్నపిల్లలు మా దుకాణం పక్కన సొమ్మసిల్లి పడిపోవడం బాధాకరం అనిపించింది .అందుకోసం సాటి మనిషిగా నా వంతు సాయంగా వచ్చి, పోయే ప్రణాళికలకు మజ్జిగ ఇవ్వడం వల్ల కాస్తయినా శక్తినిస్తుంది. అన్న ఉద్దేశంతో సోమవారం అందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ వారి, వారి ప్రాంతాలలో ఎంతోకొత్త వారి సొంత డబ్బులతో ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం మూలంగా నిరుపేద ప్రయాణికానికి కొంత ఊరట కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ తాజా మాజీ వార్డు సభ్యులు మాశెట్టి నరేష్ గుప్తాతో పాటు కీర్తిశేషులు గంప మల్లేశం కుటుంబ సభ్యులైన వెంకటేష్, సంతోష్, సతీష్ వారి కుటుంబ సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించండి

### గౌడుగుపల్లి మాజీ ఎంపీటీసీ మద్దెల స్వామి

**దౌల్తాబాద్ మే 6(జనం సాక్షి)**



రైతులను ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు చేస్తానని గుర్తించిందని, పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పేద బడుగు బలహీన వర్గాల అభ్యర్థి నీలం మధు ను భారీ మెజార్టీతో గెలిపించాలని గౌడుగుపల్లి మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మద్దెల స్వామి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీగా యువ నాయకుడు నీలం మదును భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. బిజెపి పార్టీకి క్యాడర్ లేదని, బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలు దశలవారీగా అమలు చేస్తూ ప్రజా పరిపాలన కొనసాగిస్తుందని, పేదల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని రాబోయే ఎన్నికల్లో ఎక్కువ ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అన్నారు.

## మాధవనేని రఘునందన్ రావు విజయం ఖాయం

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కౌకూరి యాదగిరి

**దౌల్తాబాద్ మే 6(జనం సాక్షి)**



బిజెపి ఎంపీ అభ్యర్థి, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే, మాధవనేని రఘునందన్ రావు గెలుపు ఖాయమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కౌకూరి యాదగిరి అన్నారు. మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరిగే మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు విజయం ఖాయమైందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ,బి ఆర్ఎస్ మాయ మాటలు జిల్లాలో ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. 10 సంవత్సరాలుగా ప్రజాధనాన్ని దోచుకుని ధనవంతులకు దోశ పెట్టిన బి ఆర్ఎస్ పార్టీ అయితే గెలిచిన వెంటనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆ విషయాన్ని ప్రజలు మర్చిపోయారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావడం కోసం ప్రజలు వారి ఓట్లను మెదక్ అభ్యర్థి అయిన రఘునందన్ రావును ఓటేసి గెలిపించే ప్రక్రియలో ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.



## మాజీ ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు, పోలీసులు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చిన్నచింతకుంట మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి వెళ్తున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వాహనాన్ని అడ్డాకుల మండల బలిజపల్లి స్టేజి దగ్గర సోమవారం ఎన్నికల అధికారులు పోలీసులు తనిఖీ చేశారు.

# వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

### దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం.శ్రీనివాస్ గౌడ్

**దౌల్తాబాద్ మే 6(జనం సాక్షి)**



దౌల్తాబాద్ మండల పరిధిలో దీపాయంపల్లి, నర్సంపేట, శేరిపల్లి గ్రామాలలో జడ్పీటీసీ రణం జ్యోతి, దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంద రోజుల్లో హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండానే మళ్లీ పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలను ఎలా ఓట్లు అడుగుతారని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇప్పటివరకు కొనసాగుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆయన యద్దేవా చేశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు తోడుదొంగలని ఆ పార్టీలకు ఓట్లు వేస్తే ప్రజలు నష్టపోతారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలోని తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ఇందులో భాగంగానే సిద్దిపేట జిల్లా దేశంలోని నెంబర్ వన్ చేసిన ఘనత మాజీ మంత్రి హరీష్ రావు దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డిని గెలిపించుకుంటే మాజీ మంత్రి హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. బిజెపి పార్టీ తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆ పార్టీ ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తుకు వస్తారని. ఎన్నికల తర్వాత మళ్లీ ప్రజల్లో ఉండరని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దేవేందర్, ఎంపీటీసీ జోడు నవీన్ కుమార్, మాజీ సర్పంచ్లు స్వప్న జనార్ధన్ రెడ్డి, చిక్కుడుసత్యనారాయణ, దౌల్తాబాద్ మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు యాదవరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వేమ శ్రీనివాస్, నర్సంపేట బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పెరుమండ్ల కనకయ్య, బిఆర్ఎస్ నాయకులు చిక్కుడు మహేష్, రాజు, భూంరెడ్డి, మంద దాకులు, పెరుమండ్ల పెంటయ్య, మందసత్యం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

### మబ్బు సాయన్న మాదిగ

**కల్వకుర్తి మే 6(జనం సాక్షి)**

తెలంగాణా రాష్ట్రంలో దాదాపు 80 లక్షల మంది మాదిగలకు ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం సీటు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు చేస్తున్న అన్యాయాని మాదిగలకు అవగాహనా కల్పించడం కోసం తేది 08-05-2024 బుదవారం ఉదయం 10 : గంటలకు జరిగే మాదిగల రాజకీయ చైతన్య సభకు కల్వకుర్తి నియోజకవర్గ మాదిగ జాతి బిడ్డలు పెద్ద ఎతున్న తరలిరావాలి అని అన్నారు. తెలంగాణా రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ మాదిగ జాతిని ఏవిదంగా మోసపూరిత మాటలు చెప్పి ఓట్లు వేయించుకుంటుందో వివరించి చైతన్య పరుస్తాం అని తెలిపారు. అదేవిదంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిదిలో ఏడు నియోజక వర్గాలల్లో మాదిగల ఓట్లు 3,75000 మూడు లక్షల డెబై ఐదు వేయిల ఓట్లు ఉన్న మాదిగలకు ఒక్క టికెట్ ఇవ్వకుండా కేవలం 62 వేల ఓట్లు ఉన్నమాల సామజిక టికెట్ ఇచింది అని తెలిపారు. రాష్ట వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మాదిగలను మోసం చేస్తుంది అని మబ్బు సాయన్న మాదిగ ఆరోపించారు. మాకు మా మలసోదరులమీద ఎలాంటి విద్వేశము లేదు కానీ కాంగ్రెస్ పార్టీ అవలంబించే తీరును మా మాదిగ జాతికి తెలియజేయడం కోసం బుదవారం రోజు ఉదయం 10 గంటలకు కల్వకుర్తి పట్టణం సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగే మాదిగ ఆత్మగౌరవ సభకు మాదిగ జాతి బిడ్డలు రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎతున్న అధికసఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలనిచ్చారు. ఈ కార్యక్రమానికి స్వేరోస్ సీనియర్ నాయకులు దుబ్బ నాగేష్, కృష్ణ, నేరటి మల్లేష్, జోగు విష్ణు మాదిగ, శ్రీశైలం, తోటపల్లి పర్వతములు, కావలి మహేష్, పోతరపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## జోరుగా కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



**కొండపాక, మే 6(జనం సాక్షి):**

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కొండపాక మండలంలో కాంగ్రెస్ పార్టీ జోరుగా ప్రచారం నిర్వహిస్తుంది.సోమవారం మండలంలోని దుద్దెడ, బందారం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరీ లింగారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ పార్లమెంట్ ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము మల్లికార్జున మాదిగ, మండల యూత్ ప్రెసిడెంట్ బట్ట పరశురాములు, మండల కోఆర్డినేటర్ పంజాబ్ చిరంజీవి, మాజీ సర్పంచ్ మహాదేవ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ చిన్న శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పంజా అఖిల్ యాదవ్, వెంకటేష్, పెద్దకుల శ్రీకాంత్ గౌడ్, బ్రహ్మచారి, నూరుద్దీన్, బూర్గుల రాజు, బూర్గుల కనకరావు, ఆరేపల్లి భాస్కర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు



## జాతీయ మాల మహానాడు రాష్ట్ర కో ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి కాంగ్రెస్‌లో చేరిక

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర కో ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామితో పాటు, బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో 16వ వార్డులోని ఎనిమిది తాండా మరియు హన్వాడ మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు ఏం కష్టం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందనే నమ్మకంతోనే ప్రజలు కాంగ్రెస్కు మద్దతు పలుకుతున్నారని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ అభివృద్ధికి తాను అండగా ఉంటానని, అందరు సహకరించాలని ఆయన కోరారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఆగిపోయిన సంక్షేమ పథకాలు అన్నీ అమలు అవుతాయి అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, హన్వాడ మండల అధ్యక్షులు మహేందర్, రాములు పాల్గొన్నారు.

## ఐజ పెద్ద వాగు బ్రిడ్జిని నిర్మాణం పూర్తి చేయాలి

**గద్వాల నడిగడ్డ మే 6 (జనం సాక్షి)**



ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రమైన జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కలిసి ఏవో భద్రప్పకి అయిజ పెద్ద వాగు బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, పులికల్ రోడ్డు పనులు త్వరగా మొదలు పెట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు, ఉద్యోగులు కాంగ్రెస్‌కు అండగా నిలవాలి

**అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి**

**మఖ్తల్ మే 06 (జనం సాక్షి)**



తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది నీళ్లు నిధులు నియామకాల కోసమని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల వాటిని విస్మరించిందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి గాలిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వం ఉద్యోగులు పెన్షనర్లకు ఏ ఒక్కసారి ఒకటో తేదీన జీతాలు జమ చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఒకటో తేదీని ఉద్యోగులు పెంచినర్లకు జీతాలు అకౌంట్లో వేస్తున్నామని అన్నారు. ఇక నిరుద్యోగులకు టిఆర్ఎస్ ప్రభుత్వం మొండి చేయి చూపించిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 36వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, దీంతోపాటు గ్రూప్ వన్ గ్రూప్ టు డీఎస్సీ నోటిఫికేషన్లను విడుదల చేసి , మరో 25 వేల ఉద్యోగాలను అతి త్వరలో భర్తీ చేయనున్నామని తెలిపారు. దీంతో ఏడాదిలోపే లక్ష ఉద్యోగాలను భర్తీ చేసి ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోనున్నారని చెప్పారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ నియోజకవర్గాల్లోకు కృష్ణా నది అతి సమీపంలో ఉన్న చాలా ప్రాంతాలకు సాగునీరు అందటం లేదని, దీంతో మక్తల్ బేటా కొడంగల్ ఎత్తిపోతలకు 2900 కోట్లు బడ్జెట్ లో కేటాయించి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసి, దాదాపు లక్షన్నర ఎకరాలకు సాగును అందించేందుకు త్వరలోనే శ్రీకారం చుట్టనున్నారని చెప్పారు. సుమారు 11 కోట్లు కూలి డబ్బులు చెల్లించి సంఘమండ బండరాన్ని తొలగించేందుకు మార్గం సుఖం చేశారని అన్నారు. పాలమూరు జిల్లాకు చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండటంతోనే అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తోందని తెలిపారు. యువకుడు ఉన్నత విద్యావంతుడు అయినా వంశీచందర్ రెడ్డి... యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్న సమయంలో విద్యార్థుల సమస్యల పట్ల, ఉద్యోగాల నోటిఫికేషన్ లపై అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేతలు లక్ష్మారెడ్డి, గోపాల్ రెడ్డి, రవికుమార్ యాదవ్ , ఏ రవికుమార్, గోలపల్లి నారాయణ, కల్లూరి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్తగా తూడి శ్రీనివాస్ రెడ్డి

**వనపర్తి బ్యూరో మే 06 (జనంసాక్షి)**



కాంగ్రెస్ పార్టీ పాటిష్టతను, పార్టీ బలోపేతాన్ని దృష్టిలో పెట్టుకొని పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా తూడి శ్రీనివాస్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం వనపర్తి నంది హిల్స్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే సోదరుడు తూడి శ్రీనివాస్ రెడ్డిని సేవలు అవసరమని అందుకు ఆయనను మండల సమన్వయకర్తగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. దీంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి మండల నాయకులు శాలువా, పూలమాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# ఉపాధి హామీ పనుల వేళలు మార్చాలి



**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. ఆంజనేయులు**

**వీపనగండ్ల మే 6 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల పరిధిలోని గోపల్ దిన్నె గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నిరంజన్, మండల సభ్యులు భాస్కర్ బృందం ఉపాధి హామీ కూలీల ప్రదేశానికి వెళ్లి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధి కూలీల సమస్యల పైన ఎంపీడీవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎం ఆంజనేయులు మాట్లాడుతూ...ఉపాధి హామీ కూలీలకు కలుషిత నీరు ఇస్తున్నారని దీనివలన కూలీల ఆరోగ్యం దెబ్బతింటుందని వారికి ఫిల్టర్ నీళ్లు తక్షణమే సరఫరా చేయాలని అన్నారు. గోపాల్ దిన్నె గ్రామానికి చెందిన అనంతమ్మ ఉపాధి కూలి కలుషిత నీరు తాగి వాంతులు విరోచనాలు అయి పనికి వెళ్లడం లేదని తెలిపారు. నల్బైడి డిగ్రీల ఉష్ణోగ్రత ఎండ తీవ్రత ఉన్న పని జరుగుతున్న ప్రదేశాలలో టెంట్లు ఏర్పాటు చేసి వారికి నీడనివ్వాలని అన్నారు. అదేవిధంగా పని వేళలో మార్పు చేయాలని, ఉదయం 6 గంటల నుండి పని ప్రారంభించి 11 గంటల వరకు ముగించాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు ఏమన్నా జరిగితే అధికారులే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ నియమించాలని కోరారు. ఉపాధి హామీ పనుల కూలి 300 రూపాయల నుండి 600కు పెంచాలని డిమాండ్ చేశారు. పని దినాలను 200 రోజులుగా పెంచాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది.



## ఇంటింటికి ప్రచారం చేసిన శేషంపల్లి బీజేపీ నాయకులు

**మల్దకల్ మే 6 (జనం సాక్షి)**

మండలం పరిధిలోని శేషంపల్లి గ్రామంలో సోమవారం 156 వ బూత్ లో స్థానిక బీజేపీ కార్యకర్తలతో కలిసి దాదాపుగా 100 కుటుంబాలను నేరుగా కలిసి మోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ 13 వ తేదీ రోజు జరిగే పార్లమెంట్ ఎన్నికలలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కి ఓటు వేసి గెలిపించి మోదీ ని మూడవసారి ప్రధానిని చేయాలనీ కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ అధ్యక్షుడు నర్సింహా నాయుడు,నాయకులు మధు, ఆంజనేయులు, పరుశరాముడు, రాజు నాగరాజు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వస్తేనే అన్ని వర్గాల ప్రజల కష్టాలు తీరుతాయి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి**

**పుల్కల్ మే 06(జనం సాక్షి)**



కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తొలుగుతాయని కాం గ్రెస్ పార్టీ పుల్కల్ మండల అధ్యక్షులు దుర్గా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలం పాటు ఇటు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అటు కేంద్రంలో బిజెపి ప్రభుత్వాలు ఇటు తెలంగాణ రాష్ట్రాన్ని అటు బిజెపి దేశాన్ని పాలించినప్పటికీ ప్రజల కష్టాలు మాత్రం ఏమాత్రం తీర్చ లేదన్నారు ఇప్పుడు ఎన్నికలు వచ్చేసరికి మేము అది చేశాం ఇది చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్న ఈ రెండు పార్టీలకు ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రతి ఒక్కరూ మళ్లీ చేతి గుర్తుకు ఓటు వేసి ఆ రెండు పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుంది అన్నారు ఇప్పటికే తమ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా పలు రకాల అభివృద్ధి పనులకు వేల కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. ఓటర్లు బిజెపి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇచ్చే డబ్బు మద్యానికి లొంగకుండా ప్రజల సంక్షేమం కోరే కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న వ్యక్తికి మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన మరో మారు ఓటర్లను విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలతో ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్పర్సన్ సరిత

**మల్దకల్ మే 6 (జనం సాక్షి)**



గద్వాల్ నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సరితమ్మ సోమవారం ప్రచారంలో భాగంగా గ్రామాల్లోనే కాకుండా ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని ప్రచారం చేశారు. మల్దకల్ మండల కేంద్రంతోపాటు కుర్తి రావులచెరువు,మంగంపేట, పెద్దోడి గ్రామాల లో ఉపాధి హామీ పనులు జరుగుతున్న చోట కూలీలకు 13వ తారీకు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమరవాయి కృష్ణారెడ్డి, మధుసూదన్ బాబు, రాజశేఖర్ రెడ్డి, గోపాల్ గోవిందు, చికిన మలకల్, కే భగవంతు, వెంకటేశ్వర గౌడ్, మహబూబ్ అలీ,చిన్న కిష్టప్ప, చిన్న సామిల్, తిమ్మప్ప, అగ్గి జయన్న కిష్టప్ప, కృష్ణ, కర్నాకర్, రామన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14 నుండి 16 వరకు శ్రీశేష దాసుల ఆరాధన ఉత్సవాలు

**మల్దకల్ మే 6 (జనంసాక్షి)**

ప్రముఖ కర్ణాటక వాగ్గేయకారులు అర్జున అంశసంభోదులు అయిన శ్రీశేష దాసుల 139 ఆరాధన ఉత్సవాలు ఈనెల 14 నుండి 15 వరకు జరుగుతాయని శ్రీ శేష దాసుల వంశస్తులైన ధీరేంద్ర దాస్ తెలిపారు.సోమవారం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో శ్రీశేష దాసుల ఆరాధన ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధీరేంద్ర దాస్ మాట్లాడుతూ ఈనెల 14న దాసుల వారి చిత్రపటంతో గ్రామ ప్రదక్షణ, ధన్వంతరి హోమం15న రథోత్సవం పవమాన హోమం,16 సత్యనారాయణ స్వామి వ్రతం ఉంటాయని తెలిపారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కటాక్షం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ ఆచారి,రాఘవేంద్ర దాస్ విష్ణు, శశాంక,చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బీరప్ప బండారు మహోత్సవం

**కృష్ణ మే 06 (జనం సాక్షి)**



మండలం హిందూపూర్ గ్రామంలో బీరప్ప బండారు స్వామివారికి శుక్రవారం నదికి వెళ్లి శనివారం పుష్కర స్నానం చేయించి ఆదివారం మధ్యాహ్నం ఊరేగింపుతో బయలుగుడి బీరప్ప గుడికి వెళ్లి అనంతరం కురుమలు ప్రధాన అర్చకులైన శివప్ప తమ్ముడు రామప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కాయ కర్పూర హారతులు వెలిగించి బీరప్ప ఆశీర్వాదం తీసుకొని ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని పూజలు చేసి నిర్వహించారు. ముఖ్య అతిథిగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. పరిసర ప్రాంతములలో చుట్టూ ఉన్న ప్రజలు, రాజకీయ నాయకులు, కురువలు ఘనంగా నిర్వహించారు. బీరప్ప బండారు మహోత్సవం ఐదు సంవత్సరాలకి ఒకసారి చేస్తున్నారని పూజారులు తెలిపారు. కానీ ఈసారి కరోనా కారణం వల్ల 9 సంవత్సరాలు తర్వాత చేస్తున్నామని అని పూజారి తెలిపారు. సోమవారం బీరప్ప బండారు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వచ్చే భక్తులందరికీ అన్న ప్రసాదం కార్యక్రమం చేశారు.

## మీకన్నా గొప్ప సేవ పరులు ఎవరు లేరు

మొదటి పేజీ తరువాయి..

యాదృచ్ఛికంగా జరిగింది కాదనీ, వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆశీస్సులతో జరిగిందని ఆయన చెప్పారు. వైశ్యుల అభ్యున్నతికి కాంగ్రెస్ మాత్రమే పనిచేస్తున్నదని, గతంలో మరే పార్టీ పనిచేయలేదని ఆయన స్పష్టం చేశారు . రాజకీయంగా వైశ్యుల అభివృద్ధికి పాటుపడిన పార్టీ కాంగ్రెస్ అని , అందుకే కొనిజేటి రోశయ్య ను ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఎంపిక చేసి వైశ్యుల ప్రతిష్టను మరింత పెంచిందని ఆయన గుర్తు చేశారు. వైశ్య కార్పొరేషన్ కు అధిక సంఖ్యలో నిధులు తేవడమే కాక పాలమూరు భవిష్యత్తు, భావి తరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. అనంతరం సన్మాన గ్రహిత కల్వ సుజాత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైశ్య కార్పోరేషన్ చైర్మన్ శ్రీమతి కల్వ సుజాత, వంశీచంద్ రెడ్డి, బెజ్జుగం రాఘవేంధర్, మిరియాల వేణుగోపాల్, చక్రధర్ గుప్త, ఎదిర ప్రమోద్, మేడిగడ్డ రామకృష్ణ, సిహెచ్ కృష్ణయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ది రివర్స్ గేర్ పాలన

కుకునూరు పల్లిలో బిఆర్ఎస్ శ్రేణులు క్రేన్ సహాయంతో భారీ గజమాలను హరీష్ రావుకు సత్కరించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ మహిళలకు నెలకు రూ.2,500 తులం బంగారం ఇస్తానని మోసం చేశారని ఆరోపించారు.కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. వడ్లకు రూ .500 బొనస్ ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈ అయిదు నెలల కాంగ్రెస్ ప్రభుత్వం లో నిత్య అవసర వస్తువులు కొండెక్కయన్నారు.కరోనాలో సైతం కేసీఆర్ రైతుల ఖాతాలో రైతు బంధు డబ్బులు జమచేశారని, ఆడబిడ్డల పెండ్లి అయితే రూ.లక్ష రూపాయలు ఇచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు.కాంగ్రెస్ బోగస్ మాటలు నమ్మి ఓట్లు వేస్తే ప్రజలు తీవ్రంగా నష్టపోతారనీ పేర్కొన్నారు.పొరపాటున బీజేపీకి ఓటేస్తే మనబతుకులు నీళ్లు లేని బాయిల పడ్డట్టేనన్నారు. రైతులంటే బీజేపీకి గిట్టదని, అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు సేవ చేస్తారన్నారు. పదేండ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రూ.350 ఉన్న సిలిండర్ ను రూ.వెయ్యి రూపాయలుకు,60 ఉన్న పెట్రోలు వంద ధర పెంచి జిఎస్టి పెట్టి నిత్యవసర సరుకులు ధరలు పెంచి గరీబోళ్ల ఉసురు పోసుకున్న బిజెపి ఓటేద్దామా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు గోవిందా అని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ను గెలిపించుకున్నామని, అట్లే బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, టీఎస్ ఎంఐడిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ లైబ్రరీ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి అనంతుల అశ్విని ప్రశాంత్, బారాస మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య, వైస్ ఎంపీపీ దేవి రవీందర్, ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యురాలు కోలా సద్గుణ రవీందర్, నాయకులు మల్లం ఐలయ్య,పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్,పిస్కా అమరేందర్, జైపాల్ రెడ్డి,ఆకుల భద్రప్ప, బొద్దుల కనకయ్య, రాధా కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వంద కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేస్తా: అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

వంద కోట్లతో పీవీఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తానని మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అన్నారు. ట్రస్టు ద్వారా నియోజకవర్గంలో కోచింగ్ సెంటర్ పెట్టి నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు కృషిచేస్తానన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించి హైదరాబాద్ లో ఉద్యోగాలు కల్పిస్తానన్నారు. ఒక్క రూపాయికే ఫంక్షన్ హాల్ అద్దెకు ఇస్తానన్నారు. నియోజకవర్గం మొత్తంలో ప్రతి ఒక్కరికీ పది లక్షల ప్రమాద బీమా చేయిస్తానన్నారు.

## పార్టీ అభ్యర్థుల గెలుపుకు పార్టీ నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కలిసి పని చేయాలి



**ఈ 5 రోజులు కష్టపడితే రాబోయే 5 ఏండ్లు మనవే**

**బిజెపి జాతీయ సంఘటన కార్యదర్శి బిఎల్ సంతోష్**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

బిజెపి పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థులను గెలిపించేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కలిసికట్టుగా పనిచేయాలని బిజెపి జాతీయ సంఘటన కార్యదర్శి బిఎల్ సంతోష్ అన్నారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్ హాల్ లో పార్లమెంటు పరిధిలోని మహబూబ్ నగర్, దేవరకద్ర, జడ్చర్ల నియోజకవర్గాల పరిధిలోని శక్తి కేంద్రాల ఇంచార్జ్‌ల, ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామాల్లో శక్తి కేంద్రాల పరిధిలో ప్రతి ఒక్కరినీ కలిసి ఓట్లు అభ్యర్థించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో బిజెపికి ప్రజల్లో ఉన్న ఆదరణను పార్టీ శ్రేణులు అందిపుచ్చుకావాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఎన్నికల్లో 12 ఎంపీ స్థానం గెలవబోతున్నామని, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించుకొని ఖాతా తెరువబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. దేశాన్ని అభివృద్ధి చేసే సత్తా దేశంలో బిజెపికి మాత్రమే సాధ్యమని, అందుకే దేశ ప్రజలంతా బిజెపి వైపు, ప్రధాని నరేంద్ర మోడీ వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ లో బిజెపి అభ్యర్థి డీకే అరుణ గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుల వలె పని చేయాలని ఆయన కోరార. ఈ సమావేశంలో కర్ణాటక ఎంపీ ముని స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి పద్మజా రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, ఎవియన్ రాజు, పార్లమెంట్ కన్వీనర్ డొకూరు పవన్ కుమార్ రెడ్డి తడితలు పాల్గొన్నారు.

## బిజెపికి ఓటు వేస్తే బడుగుల బతుకులు ఆగమే

**శివ్వంపేట మే 6 (జనం సాక్షి):**



టీపీసీసీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్ కన్వీనర్ తాళ్ల రాజు బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా శివంపేటకు రావడం జరిగింది. శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పార్టీ శ్రేణులు రాజుకు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా టీపీసీసీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్ కన్వీనర్ తాళ్ల రాజు మాట్లాడుతూ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేస్తే బడుగుల బతుకులు ఆగం అవుతాయన్నారు. బిజెపి గెలిచిన వెంటనే రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లను రద్దు చేస్తుందన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి ఇంటికి చేరుతాయన్నారు. మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా పాలనలోనే అర్హులందరికీ సంక్షేమ ఫలాలు తప్పకుండ అందుతున్నాయన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నీలం మధు ను భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమనీ వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, కొడకంచి గణేష్ గౌడ్, బానూరి నారగౌడ్, జంగం వెంకటేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి రాథోడ్, సూర్యం చౌహన్, మధు, తదితరులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉజ్వల స్టేట్ ర్యాంకర్లను సన్మానించిన ఎమ్మెల్యే చింత

మొదటి పేజీ తరువాయి..



భవిష్యత్తులో మెడిసిన్ చదివి పేద ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ఇంటర్ విద్యలో ర్యాంకులు సాధించిన విద్యార్థులందరూ ఇదే స్ఫూర్తిని పట్టుదలను కొనసాగిస్తూ రాబోయే పోటీ పరీక్షల్లో మంచి ప్రతిభను కనబరిచి అత్యుత్తమ ర్యాంకులు సాధించి వారి తల్లిదండ్రులకు సదాశివపేట పట్టణానికి మంచి పేరును తీసుకురావాలన్నారు. ఉజ్వల కళాశాల యాజమాన్య బృందాన్ని అధ్యాపకులను కూడా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్, కరస్పాండెంట్ పోల వెంకటేశం, డైరెక్టర్లు రఘు వర్ధన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, ముద్ద నాగనాథులు పాల్గొన్నారు.

## పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం



**సదాశివపేట మే 6 (జనం సాక్షి)**

సదాశివపేట పట్టణంలో సోమవారం నాడు బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డికి మద్దతుగా సదాశివపేట పట్టణంలో మునిసిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింత గోపాల్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఉన్నత చదువులు చదివిన వ్యక్తి మన ఉమ్మడి మెదక్ జిల్లాలో 11 ఏళ్ల పాటు సేవలందించి అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యారన్నారు. ఒకవైపు అధికారిగా సేవలందిస్తూనే మరోవైపు సహాయం కోరి వచ్చిన వారికి అండగా నిలిచే వ్యక్తి వెంకటరామిరెడ్డి అని పేర్కొన్నారు. తన సొంత నిధులతో 100 కోట్ల రూపాయలతో ట్రస్టు ఏర్పాటు చేసి పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తానని నిరుపేదలకు ఉచితంగా నాణ్యమైన విద్య అందించడంతోపాటు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు ఉద్యోగా మేళాలు యువత కలల సహకారం చేసేలా నిర్వహించే వ్యక్తి వెంకటరామిరెడ్డి అని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సిఎం కెసిఆర్ ఎంపీ అభ్యర్థిగా బలపరిచిన వ్యక్తి వేంకట్ రామిరెడ్డి అని ఆయనను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చింత ఆనంద్, సున్నం కిరణ్, మధునాల నర్సిములు, చిలకపల్లి రాములు, గొంగ సిదిరాములు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రాథోడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

**శివ్వంపేట మే 6 జనంసాక్షి :**



మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నీలం మధు గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శివ్వంపేట మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని బిక్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన తండలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను అందించి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్బంగా తిరుపతి రాథోడ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ఆయన అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని అన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ సూర్యం చౌహన్, శ్రీనివాస్ నాయక్, ప్రకాష్ నాయక్, రమేష్ నాయక్, మాన్ సింగ్, గన్య నాయక్, పూల్ సింగ్ నాయక్, రాజేందర్ నాయక్, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.